నిజం మా నైజం...!

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

RNI NO:TELTEL/2022/81794

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 18 | గురువారం, 18 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-







• కదిలొచ్చిన పవనం



# ఉప్పొంగిన అభిమానం!

## అభిమాని నిరంజన్‌తో ఆత్మీయ భేటీ

- అరుదైన వ్యాధితో మంచానికే పరిమితమైన యువ అభిమాని
- జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండ వాసి
- పవన్‌ను ఒకసారి కలవాలన్న నిరంజన్ కోరిక
- అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన పవన్
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా
- వైద్య ఖర్చుల నిమిత్తం ₹లక్ష ఆర్థిక సాయం

5

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటే అభిమానులకు ఎనలేని గౌరవం.. ఆయన సినిమాల్లోనే కాదు.. నిజ జీవితంలోనూ అభిమానులను ఆదరిస్తుంటారు. ఆదుకోండి అనే పిలుపు వింటేచాలు.. ఉన్నఫలంగా సాయం చేయడం ఆయనకు అలవాటు.. అందుకే చాలామంది దేవుడు అంటూ కొలుస్తుంటారు. గుండెల్లో గుడికట్టి పూజిస్తారు. ఇక.. హన్మకొండకు చెందిన నిరంజన్ అనే 17 ఏండ్ల యువకుడు అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. చిన్నప్పటి నుంచి శరీర ఎదుగుల లోపించి మంచానికే పరిమితమయ్యాడు. అయితే.. పవన్ కళ్యాణ్ అంటే తనకు అభిమానం.. ఆయనను చూడాలని ఉందని తన మనసులోని కోరిక వెళ్లడించాడు. ఈ విషయం కాస్త ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ చెవిన పడడంతో బుధవారం అధికారిక, రాజకీయ కార్యక్రమాలన్నీ వదులుకుని ఆ పవనం నింగినుంచి నేలకు దిగొచ్చినట్టు నిరంజన్‌ను చుట్టుముట్టింది. అభిమాని చేతిని ముద్దాడి మురిపించింది. ఈ దృశ్యంచూసిన యువకుడి తల్లిదండ్రుల కళ్లు ఆనందంతో తడిసిపోయాయి. "చిన్నప్పటి నుంచి మీరంటే అభిమానం" అని నిరంజన్ చెప్పడంతో పవన్ చలించి పోయారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని అతనికి కప్పి, కళ్యాణం అక్షితలు ఇచ్చి పవన్ కళ్యాణ్ ఆశీర్వదించారు.

వాస్తవ తెలంగాణ



# విద్యతోనే మార్పు

## ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తాం
- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలో అపోహలు వీడాలి..
- ఇక్కడే ఉత్తమ విద్యా బోధన లభిస్తుంది
- విద్యపై ఏటా ₹27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కొత్త విద్యా విధానం రూప కల్పనకు కమిటీ వేశాం
- ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

3

# జర్నలిస్టుల ఇండ్లస్థలాలపై క్యాబినెట్ సబ్‌కమిటీ త్వరగా నివేదికనివ్వాలి

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉంటూ విస్తృతంగా ప్రజా సేవ చేస్తున్న నేపథ్యంలో వేగంగా ఇండ్లస్థలాలు కేటాయించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, క్యాబినెట్ సబ్‌కమిటీ చైర్మెన్ మల్లు భట్టి విక్రమార్క ను కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎంకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకత్వం వినతిపత్రం సమర్పించింది. ఈసందర్భంగా జర్నలిస్టుల పరిస్థితులను ఫెడరేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బి. బసవపున్నయ్య, ఉపాధ్యక్ష?్నలు ఎల్లోయి ప్రభాకర్, జి మాణిక్‌ప్రభు, కార్యదర్శి బి.జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు పి. విజయ, షేరిభాయి గణేష్, బి. సైదులు, లలిత మంత్రికి వివరించారు. జర్నలిస్టులు సరైన వేతనాలు లేకుండా జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడులతో మీడియా రంగంలో ఉద్యోగ భద్రత కొరవడిందని చెప్పారు. ఆర్థిక పరిస్థితులు సవ్యంగా లేక మీడియా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, వెబ్ మీడియాలో అనేక మార్పులు వస్తున్నాయని చెప్పారు. కనీస అవసరాలకు సైతం ఇబ్బందులు పడాల్సి వస్తున్నదని వివరించారు. గత 40 ఏండ్లకు పైగా జర్నలిస్టులకు హైదరాబాద్‌లో ఇండ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. దీంతో ఇంటి అద్దెల భారం విపరీతంగా పడుతున్నదని వివరించారు. హైదరాబాద్ నగరంతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చాలీచాలని వేతనాలతో



జర్నలిస్టులు, వారి కుటుంబాల జీవనం అగమ్యగొచరంగా మారుతున్నదన్నారు. స్థిర నివాసం లేక అష్ట కష్టాలు పడుతున్నారని వివరించారు. ఈ పరిస్థితుల్లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమటీ నివేదికను త్వరిగతన సమర్పించాలని సూచించారు.అయితే ఈ ప్రక్రియను ఎలాంటి న్యాయ సంబంధమైనా వివాదాలు లేకుండా చెపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇండ్ల స్థలాల మంజూరీ కోసం జర్నలిస్టులు వేయి కండ్లతో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారని చెప్పారు.

అలాగే గతంలో మాదిరిగా జర్నలిస్టులకు ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. కాంట్రిబ్యూషన్ను జర్నలిస్టుల తరపున ప్రభుత్వమే చెల్లించాలని,తద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని వివరించారు. జర్నలిస్టులకు ఇచ్చే అక్రెడిటేషన్ల ప్రక్రియను వేగంగా ముగించాలని కోరారు. జర్నలిస్టుల అందరికి న్యాయం చేయాలని సూచించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో 50 శాతం రాయితీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న ధరలు, ఆకాశాన్నంటిన స్కూల్ ఫీజుల నేపథ్యంలో ఈ విషయమై దృష్టిసారించాలని సూచించారు.

# బోనస్‌ను పూర్తిగా ఎత్తేసే కుట్ర

**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** వ్యవసాయ శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొక్కుబడి సమీక్ష నిర్వహించారని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు విమర్శించారు. పంట బోనస్‌కు కోతలు, రైతన్నకు వాతలు పెట్టేందుకే సమీక్ష నిర్వహించినట్టా?అని ప్రశ్నించారు. పంట బోనస్ నుంచి ప్రభుత్వం తప్పించుకునేందుకు సన్న రకాల సంఖ్యను తగ్గించడం సిగ్గుచేటని మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఏ రకం ధాన్యం వేయాలని



సర్కారు నిర్ణయించడం అంటే రైతన్న మెడపై ప్రభుత్వం కత్తి పెట్టడమేనని తెలిపారు. మ్యానిఫెస్టోలో అన్ని రకాల పంటలకూ రూ. 500 బోనస్ అని, తర్వాత 33 రకాల సన్నాలకు పరిమితం చేశారనీ, ఇప్పుడు దాన్ని ఏడు రకాలకు తగ్గించారని గుర్తు చేశారు. ఇప్పటికే నారు వేసిన రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇంత నిర్బందంగా, కఠినంగా రైతులతో వ్యవహరించాల్సిన అవసరం ఏముందని అడిగారు. రైతులంటే ఈ ప్రభుత్వానికీ ఎందుకంత కోపమని పేర్కొన్నారు. రైతు బంధు, పంట బోనస్, పంటల బీమా, రైతు బీమా గురించి సమీక్ష చేయకపోవడం అంటే రైతు సంక్షేమాన్ని విస్మరించడమే అవుతుందని తెలిపారు. ఎన్నికలు లేకుంటే రైతు భరోసా ఇవ్వరా?అని ప్రశ్నించారు. ఏడు రకాల సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మ్యానిఫెస్టోలో చెప్పినట్టు అన్ని రకాల పంటలకూ పంట బోనస్ చెల్లించాలని కోరారు. గత యాసంగి, ఈ యాసంగి పంటలకు పెండింగ్ పెట్టిన బోనస్ డబ్బులు వెంటనే రైతు ఖాతాల్లో జమ చేయాలని కోరారు.



# సంక్షేమం లేని రేవంత్ పాలన

## ఎక్కడ చూసినా కూల్చివేతలే

- వ్యవసాయ రంగంలోనూ సంక్షోభమే
- దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- మంత్రులందరూ ఆయన బాటలోనే
- పాలేరు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

3

# సంక్షేమం లేని రేవంత్ పాలన

## ఎక్కడ చూసినా కూల్చివేతలే

- వ్యవసాయం రంగంలోనూ సంక్షోభమే
- దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి
- మంత్రులందరూ ఆయన భాటలోనే
- పాలేరు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్



పాలేరు, వాస్తవ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమం లేదని.. ఎక్కడ చూసినా కూల్చివేతలేనని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో రాక్షస పాలన సాగుతోందని విమర్శించారు. దండుపాళ్యం ముఠాకు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అయితే.. ఇక్కడ మంత్రులు ఆయనను మించిపోయారని దుయ్యబట్టారు. రెవెన్యూ మంత్రి అవినీతికి హద్దు లేకుండా పోయిందని ఆరోపించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం వెంకటగిరిలో బుధవారం సర్ పై జరిగిన కార్యకర్తల శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యమనేత కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధించారని అన్నారు. కేసీఆర్ మళ్లీ రావాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారన్నారు.

### ప్రజాపాలనలో వ్యవసాయం సంక్షోభం..

రాష్ట్రంలో వ్యవసాయం సంక్షోభంలోకి పోతే పట్టించుకున్న దిక్కు లేదని కేటీఆర్ విమర్శించారు. అరికె మంత్రి కమిషన్లకు అక్రమాలకు అంతం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని.. వారికి కనీసం యూరియా ఇచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పు కాళేశ్వరం, భక్తరామదాసు, తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసమని కేటీఆర్ స్పష్టం చేశారు. పేద విద్యార్థుల కోసం మెడికల్ కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేశామని చెప్పారు.

### సర్ పై అప్రమత్తంగా ఉండండి..

బూత్‌ల వారీగా బలమైన కార్యకర్తల నిర్మాణం జరగాలని కేటీఆర్ అన్నారు. సర్ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అని.. దేశంలో ఇప్పటికి 13 సార్లు సర్ జరిగిందని.. ఇప్పుడు 14వ సారి అని తెలిపారు. సర్ ని పట్టించుకోకపోతే నష్టం తప్పదన్నారు. ఈనెల 25 నుంచి వచ్చే నెల(జులై) 25 వరకూ ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి బూత్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్క అంశాన్ని ప్రస్తావించాలని సూచించారు. ఇది చాలా కీలకమైన సమయమని, ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలన్నారు. 'నిజాయితీగా ఎన్నికలు జరిగితే కేసీఆర్ ఈరోజు 100 సీట్లతో గెలుస్తారని.. నిజాయితీగా గెలవాలంటే మనం జాగ్రత్తగా ఉండాలి' అంటూ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాత మధు,



పువ్వాడ అజయ్, కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### వారికి మెరుగైన ట్రీట్‌మెంట్ ఇవ్వాలి..

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం మండేపల్లి శివారు లోని కేసీఆర్ నగర్‌లో పానీపూరీ తిని పలువురు అస్వస్థతకు గురైన ఘటనపై స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై వైద్యులు, అధికారులు, స్థానిక నాయకులకు ఫోన్ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ నగర్‌లో తోపుడు బండిపై విక్రయిస్తున్న పానీపూరీ తిని 12 మంది చిన్నారులు, ఏడుగురు పెద్దవాళ్లు అస్వస్థతకు గురయ్యారు. వీరిలో 12 మంది చిన్నారులు నిన్న రాత్రే సిరిసిల్ల ఆసుపత్రిలో చేరగా, ఈరోజు ఉదయం మరో ఏడుగురు పెద్దవారు ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. మొత్తం 19 మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, వీరికి ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం లేదని, అందరూ వేగంగా కోలుకుంటున్నారని వైద్యులు కేటీఆర్‌కు వివరించారు. బాధితులంతా క్షేమంగా ఉన్నారన్న విషయం తనకు ఎంతో రిలీఫ్ ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను బుధవారం సీఎం ప్రారంభించారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు. విద్యాశాఖపై ప్రభుత్వం రూ.27 వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యపై తల్లిదండ్రులకు అపోహలు ఉన్నాయని.. అందరి అపోహలు తొలగించేందుకే టీపీఎస్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

వాస్తవ తెలంగాణ





# విద్యతోనే మార్పు

## ప్రభుత్వ స్కూళ్లను చిన్నచూపు చూడొద్దు

- ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తాం
- ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభం
- ప్రభుత్వ పాఠశాలలో అపోహలు వీడాలి
- ఇక్కడే ఉత్తమ విద్యా బోధన లభిస్తుంది
- విద్యపై ఏటా ₹27 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం
- కొత్త విద్యా విధానం రూప కల్పనకు కమిటీ వేశాం
- ఆరుట్ల స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



### విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు..

విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకే విద్యా కమిషన్ వేశామని ముఖ్యమంత్రి తెలిపారు. విద్య మాత్రమే మన జీవితాలను సమూలంగా మార్చగలదన్నారు. విద్య ఖర్చు కాదని.. పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. విద్యతో సమాజంలో మార్పు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు.

### కులానికో స్కూలు పెట్టిన గత ప్రభుత్వం

గత ప్రభుత్వం వర్గానికొక స్కూల్ పెట్టి కుల వ్యవస్థను ప్రోత్సహించిందని సీఎం విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ కులానికొక స్కూల్ పెట్టారన్నారు. కుల వ్యవస్థను నిర్మూలించేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తున్నామని వివరించారు. మెస్సీని హైదరాబాద్‌కు తీసుకువస్తే విమర్శలు చేశారని.. క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపేందుకే మెస్సీని తీసుకువచ్చామని తెలిపారు. మెస్సీ.. డ్రగ్స్ ముఠా లీడర్ కాదని, ఆర్థిక నేరగాడు కాదన్నారు. గత ప్రభుత్వం యూనిఫామ్‌లు ఇస్తే.. నెల రోజులకే చిరిగిపోయాయని విమర్శిస్తూ.. ఈ ప్రభుత్వం నాణ్యమైన వస్తువులతో విద్యా కిట్ ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### ఆరుట్లలో పబ్లిక్ స్కూల్ ..

ముందుగా రేవంత్ ప్రత్యేక హెలికాప్టర్‌లో హైదరాబాద్ నుంచి రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లకు చేరుకున్నారు.. హెలిప్యాడ్ నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్ వరకు పాఠశాలకు చెందిన బస్సులో ప్రయాణించారు. అనంతరం టీపీఎస్‌ను ప్రారంభించి.. విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలతో మాట్లాడారు. ప్రీప్రైమరీ విభాగాలను సందర్శించారు. పాఠశాల లైబ్రరీ, తరగతి గదులు, ఇన్నోవేషన్ ల్యాబ్, ఫిజిక్స్, బాటనీ, కెమిస్ట్రీ ల్యాబ్స్‌ను సందర్శించిన సీఎం.. అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో సీఎం మొక్క నాటారు. డ్యాన్స్, మ్యూజిక్ రూమ్‌ను సందర్శించారు. ఫుట్‌బాల్ గ్రౌండ్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి ఫుట్‌బాల్ ఆడారు సీఎం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆరుట్లలో బహిరంగ సభను ఏర్పాటు చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# దమ్మాయిగూడలో బిజెపి అధ్యక్షులు తోట నరేష్ ఆధ్వర్యంలో "స్వచ్ఛ భారత్" కార్యక్రమం...పాల్గొన్నా, బుద్ధి శ్రీనివాస్, ఏనుగు సుదర్శన్ రెడ్డి.







**కీసర సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ, ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన, అభివృద్ధి మరియు ప్రజల విశ్వాసంలో భాగంగా... భారతీయ జనతా పార్టీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన... దమ్మాయిగూడ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు తోట నరేష్ పటేల్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ బాలాజీ నాగర్ లోని పశు వైద్యశాల మరియు దాని పరిసర ప్రాంతాలలో "స్వచ్ఛ భారత్ అభియాన్ – 2026" జిల్లా కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... "స్వచ్ఛత మరియు పరిశుభ్రత అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, అది మనందరి సామాజిక బాధ్యత" అని పిలుపునిచ్చారు.

మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వంలో గడిచిన 12 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల కోసం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను మరియు దేశవ్యాప్తంగా జరుగుతున్న అద్భుతమైన అభివృద్ధి తో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్విజయంగా 12సంవత్సరాలు పూర్తిచేసుకొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రత అనేది మన జీవితం లో భాగం చేసుకోవాలని వివరించారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ప్రతినిధులు:** బుద్ధి శ్రీనివాస్ (బీజేపీ మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు), తోట నరేష్ పటేల్ (దమ్మాయిగూడ డివిజన్ అధ్యక్షులు), ఏనుగు సుదర్శన్ రెడ్డి (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ జిల్లా కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఘట్కేసర్ మాజీ ఎంపీపీ),సింగిరెడ్డి వెంకట్ రెడ్డి (రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్, బోగారం మాజీ ఎంపీటీసీ), బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి), గాలి సంపత్ యాదవ్ జిల్లా బాధ్యులు, చలవాది ప్రవీణ్ రావు (జిల్లా మీడియా కన్వీనర్ / జిల్లా బాధ్యులు),మహేందర్ యాదవ్ (ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు), జోగారావు (చంద్రపురి కాలనీ బీజేపీ అధ్యక్షులు), కమల్ ( బాలాజీ నగర్, బీజేపీ అధ్యక్షులు), వేణుగోపాల్ (నాగారం మాజీ అధ్యక్షులు),

**దమ్మాయిగూడ సీనియర్ నాయకులు మరియు ప్రముఖులు:** రవీందర్ గౌడ్, భరత్ రెడ్డి, సుజాత నాయక్, బిలకంటి ధర్మేందర్ , తడక కృష్ణ , తాటి ఆనంద్, కృష్ణ కిషోర్, గంగా నాయక్, బిక్షపతి గౌడ్ ,సురేష్ శర్మ, శ్రీనివాస్ భిజ్జా, యాదగిరి, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున రావు, మరియు వివిధ డివిజన్ల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బాలాజీ నగర్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు సకల సౌకర్యాలు..పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని ఖాజిపల్లి జిఎంఆర్ కాలనీలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని.. త్వరలోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ఖాజిపల్లి పరిధిలోని జిఎంఆర్ కాలనీ, జర్నలిస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సర్వేనెంబర్ 181 లో ప్రజల సౌకర్యార్థం గుడి, మసీదు, చర్చి, స్మశాన వాటిక, అంగన్వాడి, చట్ పూజ ఘాట్, క్రీడా మైదానం, ప్రాథమిక పాఠశాల నిర్మాణాలకు త్వరలో స్థలాలు కేటాయించి..భవన నిర్మాణాల పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్డు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణాలకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జిఎంఆర్ కాలనీలో గ్రామ దేవత గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ శ్రీకాంత్, తహసిల్దార్ ఆంథోనీ, మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,జర్నలిస్ట్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశం



**సంగారెడ్డి జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి //** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని మేళసంగం గ్రామంలో లబ్దిదారు మల్లెపల్లి వాణి శ్రీ ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల అధ్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు సంగన్న, ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి సంగన్న, ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు బోయిని సీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, నాయకులు రవి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అనకొండ






**వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో మరో అవినీతి అనకొండ ఏసీబీకి చిక్కింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రెండు వందల కోట్ల రూపాయలకు పైనే అక్రమాస్తులను ఈ అవినీతి డిప్యూటీ డైరెక్టర్ అక్రమాస్తులు గడించినట్టు ఏసీబీ ప్రాథమిక అంచనాకు వచ్చింది. రాష్ట్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగానికి చెందిన మల్టీ జోన్–2 డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరికి చెందిన ఆస్తులపై ఏసీబీ అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడి చేశారు. ఆస్తుల గుర్తింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నది. ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా వివరాల ప్రకారం ఇటీవలన వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన కొందరు అవినీతి అధికారుల బాగోతాలను ఏసీబీ తవ్వుతున్నది. అందులో భాగంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డుల విభాగం మల్టీ జోన్ 2 కు చెందిన డిప్యూటీ డైరెక్టర్ సుంకరి నరహరి అవినీతి అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల ఆస్తులను కూడబెట్టినట్లు ఏసీబీకి సమాచారం అందింది. దీంతో డీజీ చారు సిన్హా ఆరుగురు డీఎస్పీల నేతృత్వంలో 11 ప్రత్యేక టీంలను రంగంలోకి దించారు. నారాయణగూడ, ఛత్రినాక, గచ్చిబౌలి, మియాపూర్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నరహరి తో పాటు అతని స్నేహితులు, బంధువులు బినామీలకు చెందిన 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక సోదాలను నిర్వహించారు. ఈ సోదాల్లో విస్మయం కలిగించే రీతిలో కోట్ల రూపాయల నగదు, బ్యాంకు బ్యాలెన్స్, బంగారు వెండి నగలు, విలువైన భూమి పత్రాలు, ఫ్లాట్లను నరహరి కలిగి ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలో ఐదు ఓపెన్ ప్లాట్లు, మహేశ్వరం లో 1.24 ఎకరాల వ్యవసాయ భూమి, పుప్పాలగూడ, నార్సింగి, రాజేంద్ర నగర్ లలో మూడు బహుళ అంతస్తుల భవనాలు, గచ్చిబౌలిలోని టీఎన్జీఓల కాలనీ లో జీ ౦3 భవనాన్ని నరహరి కలిగి ఉన్నట్టు ఏసీబీ గుర్తించింది. ఛత్రినాక లో రెండు అంతస్తుల ఇల్లును కూడా కలిగి ఉన్నట్టు కనుగొంది. నరహరి నివాసంలో కోటీ 50 లక్షల రూపాయల నగదుతో పాటు రూ.2.29 కోట్ల రూపాయల గల పాస్ బుక్కులు, రూ.5.04 కోట్లు గల బ్యాంకు డిపాజిట్ పత్రాలు కూడా ఏసీబీకి చిక్కాయి. దీనితో పాటు 1.3 కిలోల బంగారు నగలు, 8 కిలోల వెండి ఆభరణాలు కూడా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాయి. అలాగే రెండు విలువైన ఆధునిక కార్లు కూడా నరహరి కలిగి ఉన్నట్టు కూడా ఏసీబీ సోదాల్లో తేలింది. బైట పడ్డ నరహరి స్థిర చరాస్తుల విలువ రూ. 13,05,67,100 కోట్ల రూపాయలుగా అధికారులు తేల్చారు. అయితే వీటి బహిరంగ మార్కెట్ విలువ రూపాయలు రెండు వందల కోట్లకు పైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నరహరి భార్య పేరిట రెండు బ్యాంకు లాకర్లు కూడా ఉన్నాయనీ, వాటిలో ఏం ఉన్నాయనేది బుధవారం తేలుస్తామని అధికారులు తెలిపారు. నరహరిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును నమోదు చేసి అరెస్ట్ చేశామని ఏసీబీ అధికారులు తెలిపారు.

# కన్నుల పండువగా సిద్ధి--బుద్ధి గణపతి కల్యాణం

## అయ్యప్ప ఆలయంలో ఆధ్యాత్మిక శోభ రజతోత్సవాల్లో భక్తి పారవశ్యం





**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:–** మెదక్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో జరుగుతున్న రజతోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం సిద్ధి--బుద్ధి గణపతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య జరిగిన కల్యాణోత్సవం భక్తులను ఆకట్టుకుంది.కల్యాణ మహోత్సవాన్ని ఆలయ పూజారి అశోక్ దంపతులు నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవ, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా జరిపారు. ఈకార్యక్రమంలో గురుస్వాములు హరిదాస్, వైద్యరాజు, ఆలయ బాధ్యులు వీర్‌కుమార్, రాగి చక్రపాణి, గంగ లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్, పార్థివనాథ్, రాజన్, జగదీష్, ఉప్పల శ్రీనివాస్, రమేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



• కదిలొచ్చిన పవనం

# ఉప్పొంగిన అభిమానం!
## తరలివచ్చిన పవన్ కళ్యాణ్

- అభిమాని నిరంజన్‌తో ఆత్మీయ భేటీ
- అరుదైన వ్యాధితో మంచానికే పరిమితమైన యువ అభిమాని
- జన్యుపరమైన అనారోగ్యంతో పోరాడుతున్న హనుమకొండ వాసి
- పవన్‌ను ఒకసారి కలవాలన్న నిరంజన్ కోరిక
- అభిమాని కోరికను గౌరవించి ఇంటికి వెళ్లి పరామర్శించిన పవన్
- ఆరోగ్య పరిస్థితిపై ఆరా.. తల్లిదండ్రులకు భరోసా
- వైద్య ఖర్చుల నిమిత్తం ₹లక్ష ఆర్థిక సాయం

అరుదైన డి.ఎస్.డి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతూ ఎదుగుదల లేక మంచానికే పరిమితమైన యువ అభిమాని నిరంజన్ కోరికను మన్నించి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ఆశీర్వదిస్తూ ఆర్థిక భరోసాతో పాటు భగవంతుని తీర్థప్రసాదాలు అందజేశారు. వివరాల్లోకి వెళితే, తెలంగాణ రాష్ట్రం హనుమకొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన 17 ఏళ్ల నిరంజన్ అరుదైన వ్యాధితో పోరాడుతున్నాడు. తన చివరి కోరికగా పవన్ కల్యాణ్‌ను కలవాలని అభిలషించాడు. తెలంగాణ జనసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి బుధవారం స్వయంగా హనుమకొండలోని నిరంజన్ ఇంటికి వెళ్లారు. నిరంజన్‌ను దగ్గరకు తీసుకుని ఆత్మీయంగా పరామర్శించిన పవన్ కల్యాణ్, తల్లిదండ్రులు పొనుగోటి రాంగోపాల్, మానసతో మాట్లాడి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యం ఎక్కడ చేయిస్తున్నారు, అతన్ని కాపాడేందుకు ఏం చేయవచ్చు అన్న విషయాలపై ఆరా తీశారు. ధైర్యంగా ఉండాలని, భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు. వేంకటేశ్వరస్వామి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తానని తెలిపారు.

వాస్తవ తెలంగాణ

### జీవనోపాధికి హామీ

నిరంజన్ ఒక కుక్కపిల్లను పెంచుకోవాలని కోరగా, దాన్ని పంపిస్తానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇంటి ఓనర్ల అనుమతి అవసరమని తండ్రి చెప్పడంతో వారిని స్వయంగా పిలిపించి మాట్లాడారు. నిరంజన్ తల్లిదండ్రుల వృత్తి వివరాలు తెలుసుకుని, గతంలో కాకతీయ ఆస్పత్రి క్యాంటీన్‌లో పని చేసిన విషయాన్ని గుర్తించి, వారి జీవనోపాధి మెరుగుపర్చేందుకు క్యాంటీన్ ఏర్పాటు చేయాలని జనసేన తెలంగాణ నాయకులకు ఆదేశించారు. పరామర్శ అనంతరం పవన్ కల్యాణ్ వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో జనసేన తెలంగాణ ఇన్‌చార్జి శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, నాయకులు రాధారం రాజలింగం, ఆర్.కె. సాగర్ తదితరులు పాల్గొన్నారు



### వీడియోలు చూసిన డిప్యూటీ సీఎం

నిరంజన్ ఆరోగ్యంగా ఉన్న సమయంలో పవన్ కల్యాణ్‌ను అనుకరిస్తూ చేసిన వీడియోలు, ఫొటోలను ఆయన వీక్షించారు. తనను "చోటా గబ్బర్ సింగ్" అని పిలుస్తారని నిరంజన్ చెప్పిన విషయాన్ని తెలుసుకున్నారు.





### చలించిపోయిన పవన్

మంచానికే పరిమితమైన అభిమానిని చూసి పవన్ కల్యాణ్ భావోద్వేగానికి లోనయ్యారు. అతనితో చాలాసేపు గడిపి ఆత్మీయంగా పలకరించారు. నుదిటిపై ముద్దు పెట్టి ధైర్యం చెప్పారు. "చిన్ననాటి నుంచి మీరంటే అభిమానం" అని నిరంజన్ చెప్పిన మాటలు విని చలించిపోయారు. తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తెప్పించిన వస్త్రాన్ని నిరంజన్‌కు కప్పి, కళ్యాణం అక్షింతలు అందజేశారు. భద్రకాళి అమ్మవారి వెండి ప్రతిమకు ఆలయంలో పూజ చేయిస్తానని, దాన్ని కుటుంబ సభ్యులకు అందజేస్తానని తెలిపారు.



### పవన్ బాటలో బండ్ల గణేష్

**నిరంజన్ వైద్యానికి రూ.5 లక్షలు సాయం**

హనుమకొండకు చెందిన పవన్ కల్యాణ్ అభిమాని నిరంజన్ వైద్యం కోసం నిర్మాత బండ్ల గణేష్ రూ. అయిదు లక్షల సాయం ప్రకటించారు.. తన అభిమాన దేవుడు పవన్ కల్యాణ్ నేడు నిరంజన్ ను పరామర్శించిన నేపథ్యంలో పవన్ ను ఆదర్శంగా తీసుకుని ఈ సాయం చేస్తున్నట్లు, తన ప్రొడక్షన్ హౌస్ పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్ నుంచి ఈ విరాళం ఇస్తున్నట్లు తెలిపారు.



# ఇంద్రమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి



**మునిపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం లోని మేళసంగం గ్రామంలో లబ్దిదారు మల్లెపల్లి వాణి శ్రీ ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మునిపల్లి మండల అధ్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు సంగన్న, ప్రదీప్ రెడ్డి, సర్పంచ్ శ్రీలక్ష్మి సంగన్న, ఉప సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు బోయిని సీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్, నాయకులు రవి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహావీర్ నగర్ కాలనీ, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో పాదయాత్ర చేసిన మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహావీర్ నగర్ కాలనీ మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో డ్రైనేజ్ సమస్య ఏర్పడి కొన్ని మ్యాన్ హోల్స్ నుండి డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీవాసులు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చి వారికి వినతి పత్రాన్ని అందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వెంకటేష్ గౌడ్ వెంటనే మహావీర్ నగర్ కాలనీ మరియు సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ జలమండలి అధికారులతో ఫోన్లో మాట్లాడి డ్రైనేజ్ పొంగుతున్న సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది. డ్రైనేజీ లైన్లు నిండిపోయి జామ్ అవ్వడంతో కొంతమంది ఇండ్లలోకి డ్రైనేజీ నీరు రివర్స్ వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వెంటనే డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా సమస్య పునరావృతం కాకుండా శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ దృష్టికి మరియు సంబంధిత అధికారుల దృష్టికి డ్రైనేజ్ సమస్యను తీసుకువెళ్లి నూతన డ్రైనేజీ లైన్ ను మంజూరు చేయించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నోళ్ల శ్రీనివాస్, వీరేశం, హరీష్, రాములు గౌడ్, నారాయణ, ప్లంబర్ శ్రీనివాస్, రామస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రస్తుత సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తుకు వెన్నెముకలని, కళాశాల స్థాయి నుంచే డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకొని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల కోరిక మేరకు అతి త్వరలో బెంచీలు అందచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణ కుమార్, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# జిన్నారం శివాలయం అభివృద్ధికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**ఇంద్రధనస్సు దినపత్రిక జిన్నారం న్యూస్ జూన్ 18** జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ జీవన జ్యోతిర్లింగం శివాలయం అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆలయం ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కీర్తిశేషులు గూడెం విష్ణువర్ధన్ రెడ్డి స్మారక శివాలయం మండప నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండప నిర్మాణానికి 36 లక్షల రూపాయల సొంత నిధులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులకు చెప్పిన అందజేశారు. గతంలోనూ ఆలయంలో సాలహారం నిర్మాణానికి 16 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. నియోజకవర్గం వ్యాప్తంగా కుల మతాలకు అతీతంగా అందరిలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా సొంత నిధులతో దేవాలయాలు, మసీదులు, చర్చిలు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, తహసిల్దార్ ఆంథోనీ, సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లకుంట సుందరీకరణ పనులకు శ్రీకారం

## - ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్



**గుమ్మడిదల వాస్తవ తెలంగాణ న్యూస్** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువు సుందరీకరణ పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ శంకుస్థాపన చేశారు. హెటెరో పరిశ్రమ సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న ఈ అభివృద్ధి పనులను వార్డు కౌన్సిలర్లు, గ్రామ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని నల్లకుంట అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. చెరువు పరిసరాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు అభిషెట్టి రాజశేఖర్, నర్సంపల్లి రాజిరెడ్డి, నాయకులు శేఖర్ రెడ్డి, పరిశ్రమ ప్రతినిధులు బీవీ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో చక్కటి భవనాన్ని నిర్మించి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో చక్కటి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. స్కూల్ యాజమాన్యం కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తూ తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం ఎతీ దినేష్ భరత్, రేఖ, విజయలక్ష్మి, అమీర్ భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** రూ.1 కోటి 88 లక్షల రూపాయలతో మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.మియాపూర్ డివి జన్ పరిధిలోని ప్రజయ్ షెల్టర్ ,జనప్రియ వెస్ట్ సిటీ, నాగార్జున ఎనక్లేవ్ కాలనీల లో రూ.1 కోటి 88 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూత నంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావు తో ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన PAC చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం ప్రజయ్ షెల్టర్, జనప్రియ వెస్ట్ సిటీ, నాగార్జున ఎనక్లేవ్ కాలనీ లో రూ. 1కోటి 88 లక్షల రూపా యలతో నూతనంగా చేపట్టబోయే బీటీ రోడ్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, బీటీ , సీసీ రోడ్ల పనులకు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగా లలో అభివృద్ధి చేస్తామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచే స్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోక జకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఎసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పిఎసి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఎసి చైర్మన్ గాంధీ అధికా రులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని PAC చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. శేరిలిం గంపల్లి నియోజ కవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్ని వేళలో ప్రజలకు అందుబా టులోకి ఉంటానని ,మె రుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వస తుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, గచ్చిబౌలి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియో జకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజక ˇవర్గంగా తీర్చి దిద్దు తానని పిఎసి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

# వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రధాన కార్యాలయంను ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరికెపూడి గాంధీ





**శేరిలింగంపల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ సమీపంన, రామకృష్ణ వీధి రోడ్డు చివరన నూతనంగా ఏర్పాటు చేసిన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ దినదిన అభివృద్ధి చెందాలని చిన్న వ్యాపారస్తులకు లోన్ సౌకర్యము అందుబాటులో ఉంటుంది అని, ప్రజలకు మేలు చేసే విధంగా ఈ సొసైటీ పనిచేయుచున్నావని తెలిపారు రుణాలు తీసుకొని వ్యాపారం అభివృద్ధి చెందాలని తిరిగి బ్యాంకు వారికి రుణాలు చెల్లించాలని పిఎసి చైర్మన్ గాంధీ కోరారు ముఖ్యంగా మహిళా సంఘాలకు చిన్న వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగపడుతుందని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , మంజుల కమిటీ సభ్యులు జి నర్సింగ్ రావు లక్ష్మీనారాయణ జి ప్రసాద్ నాని తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా వాసుదేవ్ కోఆపరేటివ్ చైర్మన్ రామారావు శ్రీ మయ్య కే నాగరాజు బి తిరుపతిరావు డి వెంకటేశం కే వెంకట పద్మావతి యు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్



**కూకట్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** మియాపూర్‌లో నిర్వహించిన సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమానికి రాచమల్ల కృష్ణ పటేల్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ , తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ , టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి , రామచంద్ర , బాలింగ్ యాదగిరి గౌడ్ , వీరేందర్ గౌడ్ , కరుణాకర్ గౌడ్ , ప్రవీణ్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , తిరుపతి , తాండ్ర రాంచందర్ గౌడ్ , మహేందర్ ముదిరాజ్ , రవికుమార్ గౌడ్ , వాసు , దినేష్ గౌడ్ , గిరి , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిన వారికి అండగా నిలిచిన తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఎంఐజీ ఫేజ్-2, విద్యుత్ నగర్, రోడ్ నెం.15లో ఉన్న గోపాల్ సెలూన్ షాప్ గతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన నేపథ్యంలో, ఆయనకు అండగా నిలుస్తూ తెల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ లలిత సోమిరెడ్డి ఆర్థిక సహాయాన్ని అందజేసి, తిరిగి తన జీవనోపాధిని పునఃప్రారంభించేందుకు తోడ్పాటును అందించారు. ఇదే సందర్భంగా విద్యుత్ నగర్ రోడ్ నెం.11/12లో నూతనంగా ప్రారంభమైన మంగళి ఆంజనేయులు హెయిర్ సెలూన్ ప్రారంభోత్సవానికి హాజరైన వారు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన అతిథులందరికీ ఆత్మీయ స్వాగతం పలికి, సత్కరించిన మంగళి ఆంజనేయులు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు లచ్చిరామ్, బాబ్జి , మాజీ ఎంఐజీ జనరల్ సెక్రటరీ యాదయ్య , మాజీ ఎంపీటీసీ ఇంగ్లీష్ యాదగిరి , ఎంఐజీ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ వార్డ్ మెంబర్ శ్రీశైలం, కెంసారం శ్రీధర్ , మంగళి నర్సింహ, మంగళి లింగం , బాస్ రాజు మరియు విద్యుత్ నగర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు గోపాల్ కు తమ సంఘీభావాన్ని తెలియజేస్తూ, లలిత సోమిరెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని అభినందించారు.

# పోటీలలో గెలిచిన మహిళలకు బహుమతులు అందజేసిన సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 12 ఏండ్ల సుపరిపాలన సందర్భంగా సంగారెడ్డి పట్టణం లోని గాంధీ స్కూల్ లో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాయింగ్, వంటలు పోటీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థులకి బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్ రావు దేశ్ పాండే. సంగారెడ్డి పట్టణ అధ్యక్షులు వాసు, విజయ్, సీనియర్ నాయకులు తులసిరెడ్డి, నాగరాజ్ మహిళా మోర్చా నాయకులు జోష్నా ఇతర నాయకులు పాల్గొన్నారు.

